ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 9 ఏప్రిల్ 2024



నవ ఉషస్సుల ఉగాది

మామిడాకుల తోరణాలు.. మంగళనాదాలు, కోకిలమ్మ రాగాలు, వసంతుని వలపు గీతాలు, వేపపూల వగరు భాష్యాలను తెలిపే ఉగాది పండగ వచ్చేసింది. కొత్త తెలుగు సంవత్సరాదికి ఘనంగా స్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. షడ్రుచులతో చేసే ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకంగా నిలవనుంది. తీయని భక్ష్యాలు ఈ వేడుకకు మరింత ఆనందాన్ని జోడించనున్నాయి.

ఉగాది పచ్చడి విశిష్టత



ఉగాది విశిష్టత పచ్చడి. జీవితంలో మంచి చెడులు, కష్టసుఖాలు అంతర్భాగమని వాటిని ధైర్యంగా స్వీకరించడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఈ పచ్చడి అంతరార్థం. కొత్త సంవత్సరానికి గుర్తుగా కొత్త బెల్లం, చింతపండు, మామిడి కాయ, వేపపువ్వు, మిరియాలు, ఉప్పు కలిపి ఉగాది పచ్చడి తయారు చేస్తారు. ఈ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడికి విశిష్టత ఉంది. తీపి, చేదు, కారం, ఉప్పు, పులుపు వగరు రుచులు విచారం, సంతోషం, కోపం, భయం, అయిష్టత, ఆశ్చర్యానికి గుర్తుగా సూచిస్తాయి.

రంగారెడ్డి అర్బన్/ వికారాబాద్/మేడ్చల్ (ఆంధ్రజ్యోతి, ఏప్రిల్ 8) : శుభకృత్ నామ సంవత్సరం ముగిసింది. తెలుగు సంవత్సరాది.. ఉగాది పండగ ప్రారంభంతో నేటి నుంచి శ్రీక్రోధినామ సంవత్సరంలో అడుగు పెట్టనున్నారు. అందరి జీవితాల్లో కోటి కాంతులు నిండాలని కోరుకుంటూ నేడు 'ఉగాది'ని అత్యంత ఘనంగా నిర్వహించుకునేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. వివిధ ప్రాంతాల్లో పంచాంగ పఠనాలు, పచ్చళ్ల పంపిణీ, ఆలయాల్లో ప్రత్యేక పూజల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉగాది పండగను పురస్కరించుకుని ఆలయాలను ముస్తాబు చేశారు.

దొరకని వేప పువ్వు

ఉగాది నాటికి ఆకురాలి కొత్త చిగుళ్లు వేయడంతో పాటు పూత పూయాల్సిన వేప చెట్లకు పూత లేదు. కొత్తగా చిగురించినప్పటికీ పూత మాత్రం పూయలేదు. ఒకప్పుడు ఉగాది వచ్చిందంటే ఇంటి ఆవరణ లోనే, ఇంటి పక్కనే దొరిక వేపపువ్వు దొరికేది. నేడు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పచ్చడికి కరువైన మామిడి..

ఉగాడి పచ్చడిలో ఉపయోగించే మామిడి కాయలు ఈ సారి కరువైంది. పూత నిలవ లేదు. పింద ఎదగ లేదు. ఈసారి మామిడి కాయల కొరత ఏర్పడింది. కిలో మామిడి రూ.150-200 వరకు విక్రయిస్తున్నారు.

నేడు వైభవంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు



పంచాంగ శ్రవణం.. ప్రాధాన్యం



ఉగాది పండగ అంటే అందరికీ టక్కున గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి, పంచాగ శ్రవణం. నేడు క్రోధి నామ సంవత్సర ఉగాది పండగను జరుపుకోనున్నారు. అందుకే ఉగాది పండుగైన తొలిరోజున ఆలయాల్లో లేదా ఆధ్యాత్మిక ప్రాంతాల్లో పండితులు పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ సమయంలో వచ్చే ఏడాది వరకు తమ రాశి ఫలాలు, గ్రహాల స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుంటారు. కొత్త సంవత్సరంలో పాడి పంటలు, వాతావరణ అనుకూలతలు, ఆదాయ, వ్యయాలు, గ్రహానుగ్రహఫలాలు తెలుసుకుంటారు.

ఉగాది పండగ శుభాకాంక్షలు



కలెక్టర్ నారాయణరెడ్డి




కలెక్టర్ గౌతమ్ పోట్రు

ఉగాది పర్వదినం సందర్భంగా వికారాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు సి.నారాయణ రెడ్డి, గౌతమ్‌పోట్రు ఆయా జిల్లాల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు సన్నాహాలు

ఈనెల 20 వరకు దరఖాస్తుకు అవకాశం



మేడ్చల్ ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయ, ఉద్యోగులు, పోలీసులకు ఎన్నికల విధులు కేటాయిస్తారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 3,228 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ ముందుగానే ఓటేసే అవకాశం ఇచ్చింది. ఇటీవల శిక్షణ పొందిన సిబ్బందికి పోస్టల్ ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్‌కు ఫారం-12 అవసరం ఉంటుంది. ఉద్యోగుల వివరాలు, వారు ఎక్కడ ఓటు వేయనున్నారో తదితర అంశాలను పూరించి దరఖాస్తుకు అవకాశం ఇస్తారు.

సొంత నియోజకవర్గంలోనూ ఓటేయొచ్చు

పోస్టల్ బ్యాలెట్ వినియోగించే ఉద్యోగులు ఫారం-12ను ఈనెల 20వ తేదీ వరకు అందజేయాల్సి ఉంటుంది. శిక్షణ ఇచ్చిన ప్రాంతాలతో పాటు ఏఆర్‌ఓ కార్యాలయాల నుంచి ఫారాలను అందించారు. దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించారు. ఫారం-12లో సమర్పించిన వివరాల ప్రకారం పోస్టల్ బ్యాలెట్‌ను అధికారులు అందజేస్తారు. ఉద్యోగులు వారివారి సొంత నియోజకవర్గంలో ఓటు వేయాలని దరఖాస్తు చేసుకుంటే ఒకరోజు సెలవు మంజూరు చేస్తారు. ఆరోజున ఉద్యోగులు సొంత నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటేసే అవకాశం కల్పిస్తారు. ఉద్యోగి ఎక్కడ ఓటు వేయనున్నారో దరఖాస్తు ఫారంలో ముందస్తుగా తెలియజేయాల్సి ఉంటుంది.

కొడంగల్ నుంచి 50వేల మెజార్టీ ఇవ్వాలి

- పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



కార్యకర్తలతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంపరిధిలోకి వచ్చే కొడంగల్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో 50వేల మెజార్టీ తగ్గకుండా ఆధిక్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం కొడంగల్‌లోని తన నివాసంలో పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, పార్టీ పరిశీలకుడు సంపత్‌కుమార్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాలు, రెండు మునిసిపాలిటీల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన సమీక్ష రాత్రి7 గంటల వరకు కొనసాగింది. అనంతరం ఆయన తన నివాసానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్‌రెడ్డిని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కొడంగల్‌ను దెబ్బ తీసేందుకు కుట్రలు, పన్నాగాలు పన్నుతున్నారని, ఇదంతా రేవంత్‌రెడ్డిని దెబ్బతీయడం కాదని కొడంగల్ అభివృద్ధినే దెబ్బతీయడమేనని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంపై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలని, కాంగ్రెస్ కార్యకర్తలు మరో రేవంత్‌రెడ్డిగా మారి పనిచేయాలని శ్రేణులకు పిలుపు నిచ్చారు. తాను ఎక్కడున్నా తన గుండె చప్పుడు కొడంగలేనని స్పష్టం చేశారు. తనతో కొట్లాడే హక్కు.. తనతో పట్టుపట్టి పని చేయించుకునే అధికారం మీకున్నదని ఆయన ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో పేర్కొన్నారు. నియోజకవర్గానికి మెడికల్, ఇంజనీరింగ్, వెటర్నరీ, నర్సింగ్ జూనియర్, డిగ్రీ కాలేజీలు తెచ్చుకున్నామని, వందల కోట్లతో తండాలకు రోడ్లు మంజూరు చేసుకున్నామని, రూ.4వేల కోట్లతో నారాయణపేట్ - కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తెచ్చుకున్నామనే విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్‌లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా ?అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని కొడంగల్ నియోజకవర్గం నుంచి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించాలన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల్లో కొడంగల్ నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యూసూఫ్ పాల్గొన్నారు.

ఈవీఎంలు వచ్చేశాయ్

స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చిన అధికారులు ▸ వేగం పుంజుకున్న ఎన్నికల ప్రక్రియ



వాహనంలో నుంచి ఈవీఎంలు బాక్స్‌లను తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

తాండూరు, ఏప్రిల్ 8: చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన యంత్రాలు తాండూరుకు చేరుకున్నాయి. తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 277 పోలింగ్ బూత్‌లకు సంబంధించి వీవీప్యాడ్స్ , ఈవీఎంలు, బ్యాటరీలు, అదనపు సామగ్రిని వికారాబాద్‌లోని గోదాం నుంచి తాండూరు పట్టణం సెయింట్ మార్క్స్ హైస్కూల్‌కు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈ ప్రక్రియ అంతా ఎన్నికల సహాయ అధికారి ఆర్డీవో శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనతో పాటు తహసీల్దార్ తారాసింగ్ , ఆర్ఐ రాజిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజుగౌడ్, హబీబ్ లాల, వడ్డె శ్రీనివాస్, గౌరీశంకర్, అమీర్, కార్తీక్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్‌యంత్రాగం ఉన్నారు.

భక్తులతో పోటెత్తిన ఏకశిలా పర్వతం



పాంబండపై దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

కులకచర్ల, ఏప్రిల్ 8:కులకచర్ల మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. పది రోజులుగా సాగుతున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఏకశిలా పర్వతం పాంబండ భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజామున అగ్నిగుండం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ పాలకవర్గం సభ్యులు సన్మానించారు. కోనేరులో స్నానం చేసిన భక్తులు శ్రీరామలింగేశ్వరస్వామి దర్శనం కోసం బారులు తీరారు. సాయంత్రం వరకు భక్తుల తాకిడి కొనసాగింది. ఆలయ చైర్మన్ నర్సమ్మరాములు, ఏవో సుధాకర్ పర్యవేక్షించారు. కృష్ణవేణి ట్యాలెంట్ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, కులకచర్ల ఎంపీటీసీ ఆనంద్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, సంజీవ్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు



తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- జిల్లాలో మిషన్‌భగీరథ ద్వారా 755 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నాం
- అత్యవసర పరిస్థితుల్లో బోర్లను అద్దెకు తీసుకుని సరఫరా చేయాలి
- జిల్లా ప్రత్యేకాధికారి విజయేంద్ర బోయ

వికారాబాద్/పరిగి ఏప్రిల్ 8 : తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, రోడ్ల-భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి, వికారాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మలతో కలిసి తాగునీటి సరఫరాపై జడ్పీ సీఈవో, డీపీవో, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేంద్రబోయ మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యమిస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అవసరమైన చోట నీటి రవాణా కోసం ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్దీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, పంచాయతీల కార్యదర్శులు చూసుకోవాలన్నారు.

టోల్ ఫ్రీ నెంబరు 08416-242136 ప్రారంభం

తాగునీటి ఇబ్బంది కలగకుండా, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రారంభించారు. సమస్యలుంటే 08416-242136 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు మున్సిపల్ పరిధిలో కమిషనర్లు, పంచాయతీల్లో కార్యదర్శులు పర్యవేక్షిస్తారన్నారు. సమీక్షలోఅసిస్టెంట్ కలెక్టర్ నారాయణఅమిత్, మిషన్ భగీరథ ఎస్ఈ ఆంజనేయులు, జెడ్పీ సీఈవో సుధీర్, డీపీవో జయసుధ, సంధ్యారాణి, శంకర్ నాయక్, మిషన్ భగీరథ డీఈలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర రవాణ, రోడ్డు,భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయేంద్రబోయ అధికారులను ఆదేశించారు. పరిగి మండలం జాఫర్‌పల్లిలోని మిషన్‌భగీరథ ప్లాంట్‌ను కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, మిషన్‌భగీరథ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం నీటిశుద్ధి విధానాన్ని మ్యాప్ ద్వారా పరిశీలించారు. అనంతరం అధికారులతో ఆమె మాట్లాడారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలైన పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్‌ల పరిధిలోని 755 గ్రామాలకు తాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు కలిగినప్పుడు ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుని సరఫరా చేయాలని సూచించారు.



రాఘవాపూర్‌లో మిషన్ భగీరథ గ్రిడ్‌ను పరిశీలిస్తున్న విజయేంద్రబోయ, కలెక్టర్ నారాయణరెడ్డి

గ్రామానికి ఉపయోగపడేలా ఉపాధి పనులు చేపట్టాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. కూలీల సంఖ్యను పెంచుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, పంచాయతీల్లో పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చన్నారు. లేబర్ పనిచేసే చోట తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో లేబర్ ఉదయమే వెళ్లి 11.30 గంటల వరకు ఇంటికి తిరిగి వచ్చే విధంగా అధికారులు మానిటరింగ్ చేయాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఎంపీడీవోలు ఏపీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ - మంగళవారం
సాయంత్రం - 6:36

సహర్ - బుధవారం
ఉదయం - 4:42

ఉగాది శుభాకాంక్షలతో

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

SVC జెమిని 70ఎంఎం - మంచిర్యాల

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	అట్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట	ఎస్‌2 సోమ - మల్లాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఐకాన్ - హైటెక్‌సిటీ	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ఎస్‌2 - వరంగల్	సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస 70 - కడ్తాల్	శివం 70 - సారపాక	తిరుమల 70 - గజ్వేల్
శ్రీదేవి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర 70 - తూప్రాన్	లక్ష్మి - మానుగూరు	హరిహర 70 - జమ్మికుంట
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస 70 - నర్సాపూర్	రంజీత 70 - కారేపల్లి	శ్రీనివాస 70 - ఆమంగల్	కృష్ణ టాకీస్ - నంబిపేట
గీతా - నిజామాబాద్	రంగ 70 ఎ/సి - వనపర్తి	వెంకటరామా 70 - తల్లాడ	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటేశ్వర 70 - కోదాడ
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - ఐజా	లక్ష్మి 70 - దోర్నకల్	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	శ్రీనివాస - చొప్పదండి

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఉగాది శుభాకాంక్షలతో

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05,4.00,7.00,8.00,10.00	సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50	సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

ఎస్‌2 - వరంగల్	గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	భవాని 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ	వేణుమాల్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - నర్సాపూర్	భువనేశ్వరి 70 - ఐజా
శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	నేషనల్ 70 - కల్వకుర్తి	మరియు మీ అభిమాన థియేటర్లలో

SHIVA SAI FILMS 9030161717

ఉగాది శుభాకాంక్షలతో

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తాల్లూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm

ఎస్‌2 - వరంగల్	SVC గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	జిఆర్ మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - తాండూర్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	విశ్వరూప - కొత్తగూడెం
			మిరాజ్ సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినిమాస్ - బాలానగర్
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
ఎస్‌2 సోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట్

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.25,8.00,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,8.20,11.10	సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00
గలేరియా - పంజాగుట్ట 10.45,8.00,11.00	మంత్రామాల్- అత్తాపూర్ 11.20,8.20,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.35,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50	సుధా - శాలిబండ 2.10,8.20,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,10.45
		మూవీటైమ్ - అమీర్‌పేట్ 7.15 pm

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చాం

▸ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి వేం నరేందర్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 8: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టఫలితంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, వచ్చే ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం పరిగిలోని ఏబీఎస్ ప్లాజాలో జరిగిన నియోజకవర్గస్థాయి బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి వివాద రహితుడని, నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి అని చెప్పారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని తుక్కుగూడ నుంచే శ్రీకారం చుట్టి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్, నియోజకవర్గ, మండలాల వారీగా క్లస్టర్లుగా ఏర్పాటు చేసుకుని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాలతో కమిటీలు సమన్వయంతో పని చేస్తే కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బీఆర్ఎస్ నాయకులు పూడూరు మండల పీఏసీఎస్ మాజీచైర్మన్ నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ సౌమ్య, నాయకులు అనంతరాంలు తదితరులు 30మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆపార్టీకి రాజీనామా చేసి సోమవారం పరిగిలో జరిగిన సమావేశంలో పార్లమెంట్ ఇన్‌చార్జి వేం నరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

పార్టీల చూపు రేవంత్ వైపే: రంజిత్‌రెడ్డి

రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు సీఎం రేవంత్‌రెడ్డి వైపే చూస్తున్నాయని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న నాయకుడని, కసి,పట్టుదలతో ముందుకుసాగే నేతగా అని అన్నారు. రేవంత్ నాయకత్వంతోనే రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 140కోట్ల జనాభా ఉన్న దేశంలో పేదరికం కూడా అదేస్థాయిలో ఉందన్నారు. దీనికి కారణం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచే ప్రభుత్వమని ఆరోపించారు. బీజేపీకి ఎన్నికల్లో చెప్పుకోవడానికి ఏం లేదని, రామాలయం పేరుతో రాజకీయం చేస్తోందని విమర్శించారు. దీన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండూ సమానంగా జరగాలన్నారు. తాను విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఇక బీఆర్ఎస్‌ను ప్రజలు పక్కన పెట్టారని ఆ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పునరుద్ఘాటించారు. మరోసారి చేవెళ్ల ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏవ్యక్తి ఫోన్ చేసినా వెంటనే అక్కడ వాలుతానని చెప్పారు.

కొండాపైవంగ్యవాఖ్యలు

పరిగి కార్యకర్తల వేదికగా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చేవెళ్ల నుంచి ఇద్దరం ఐదేళ్ల చొప్పున పనిచేశామని కొండా ఒక్కరోజైనా గ్రామాలను సందర్శించారా? అని ప్రశ్నించారు. కనీసం నియోజకవర్గ పరిధిలోనే ఆయన కనిపించలేదని విమర్శించారు. తాను ఐదేళ్లలో తన బిజినెస్ ఆఫీసుకు వెళ్లకుండా ప్రజల్లో ఉన్నానని చెప్పారు. కొండా ఆస్పత్రులకు వెళ్లే ప్రజలు డిస్కౌంట్ అడిగితే నీది ఏపార్టీ అని అడుగుతారని ఎద్దేవా చేశారు. మీ పార్టీయే సార్.. అని చెప్పినా నీవు మా పార్టీ కావని డిస్కౌంట్ ఎందుకు ఇస్తానని తప్పించుకునే నాయకుడు కొండా అని విమర్శించారు. కొండాను కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలంట, జనమే కొండాకు రిటైర్‌మెంట్ ఇస్తారంటూ వ్యగ్యాస్త్రాలను సంధించారు. తాను బీఆర్ఎస్ ఎంపీగా పార్టీలకతీతంగా అందరికీ సాయం చేశానని, ఇక మీదట అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందే రాజకీయాలు చేయాలని, గానీ, ఐదేళ్లపాటు రాజకీయం చేయరాదని సూచించారు.

రెండు ప్రాజెక్టులతో పరిగికి సాగునీరు: రామ్మోహన్‌రెడ్డి

పరిగికి చేవెళ్ల ప్రాణహిత, పాలమూరు ఎత్తిపోతల ద్వారా సాగునీరు తీసుకొస్తామని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించి రెండు నదీజలాలను అక్కడ కలిసేలా నిర్మిస్తామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన పట్టుదలతోనే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఐదునెలల వరకు కనీసం క్యాబినెట్ సమావేశం కూడా నిర్వహించలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంతోపాటు, మంత్రులు, ఎమ్మెల్యేలు 24గంటలు పనిచేస్తున్నామని తెలిపారు. ప్రప్రథమంగా గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణపనులు చేపడుతున్నామని చెప్పారు. కార్యకర్తలకు పనితో పాటు, ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలు సంపూర్ణంగా అమలుచేస్తామన్నారు. పరిగికి ట్రిబుల్‌ఆర్, వికారాబాద్‌కు మెట్రోలైన్ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అప్పా నుంచి మన్నెగూడ వరకు నాలుగులేన్ల రోడ్డును త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కరెంట్ బిల్లులు ఎవరూ చెల్లించరాదని, ఎన్నికల కోడ్ పోగానే జీరోబిల్లులు ఇప్పిస్తామని తెలిపారు. గ్రామాల్లో త్వరలోనే ఐదుగురి సభ్యులతో ఇందిరమ్మ కమిటీలు వేసి ప్రభుత్వ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. కమిటీలు సిఫారసు చేసిన వారికే ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, ఆ పార్టీలోని నాయకులంతా కాంగ్రెస్‌లో చేరాలని కోరారు. ఈ సమావేశంలో పీసీసీ కార్యదర్శి రాములు, సభ్యులు టి.రిత్విక్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్ కృష్ణ, కార్యదర్శులు బి.భీంరెడ్డి, కె.హన్మంత్‌ముదిరాజ్, కద్మూరు ఆనందం, కొమిరె రాచంద్రయ్య, బ్లాక్ వన్, టు కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దాంతి పార్థసారథి, భరత్ కుమార్, కులకచర్ల, దోమ ఎంపీపీలు సత్యహరిశ్చంద్ర, అనసూయ, పట్టణ అధ్యక్షుడు ఇ.కృష్ణ, పరిగి, పూడూరు, కులకచర్ల, చౌడాపూర్, దోమ, గండీడ్, మహ్మదాబాద్ మండలాల పార్టీ అధ్యక్షులు బి.పరుశరాంరెడ్డి, సురేందర్, బీఎస్ ఆంజనేయులు, అశోక్, విజయ్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, కేఎం నారాయణ, వైఎస్ ఎంపీపీలు కె.సత్యనారాయణ, జి.రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి



మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

కాంగ్రెస్‌పై ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయి

▸ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 : కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోయిన ప్రజలకు నాలుగు నెలల్లోనే ఆ పార్టీపై భ్రమలు తొలగిపోయాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలోనే పల్లెలు, పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ రావడంతోనే కరువు వచ్చిందని ప్రజలకు తిరిగి అవస్థలు మొదలయ్యాయని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏ ఒక్క గ్యారంటీ అమలుకాలేదని ఎద్దేవా చేశారు. రబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయంకోసం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 12న బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, జడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ, ఆ పార్టీ మండలాధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, కిషన్‌గౌడ్, చీరాల రమేష్, రమేష్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, జంగయ్య, దామోదర్ తదితరులున్నారు.

ఉపాధి డబ్బులు విడుదల చేయాలి

కందుకూరు, ఏప్రిల్ 8 : జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వెంటనే కూలీ డబ్బులను విడుదల చేయాలని వారికి సంవత్సరానికి రెండు వందల రోజులు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం నాయకులతో కలిసి ఎంపీడీవో సరితకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, మంచినీటి వసతి, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

రేపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 8: మహేశ్వరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, గౌరవ వేతనం ప్రాతిపదికన పోస్టులను భర్తీ చేస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తాత్కాలిక ప్రాతిపదికన గౌరవ వేతనం ఆధారంగా సీనియర్ రెసిడెంట్‌లు, ట్యూటర్ పోస్టుల నియామకానికి అభ్యర్థుల నుంచి 2024 మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. 34 పోస్టుల భర్తీకి ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు శివరాంపల్లిలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన కోరారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఓటర్లు

ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కొత్తూర్, ఏప్రిల్ 8 : ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం కొత్తూర్‌లో ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్, కమిషనర్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రతీ ఒక్కరు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించుకుని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

▸ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను



ఆమనగల్లు, ఏప్రిల్ 8 : లోక్‌సభ ఎన్నికల నిర్వాహణకు కల్వకుర్తి నియోజకవర్గంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు లోక్‌సభ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీను తెలిపారు. సజావుగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వాహణకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆమనగల్లు మండలంలో సోమవారం శ్రీను పర్యటించి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 2,43,750 మంది ఓటర్లకు 262 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9 చోట్ల ఓటర్లకు అనుగుణంగా అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ అనుమతికి నివేదించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వాహణ కోసం ఇప్పటికే 1,121 మంది పీవో, ఏపీవో, ఓపీవోలను నియమించి వారికి మొదటి విడత శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండి, ఓటు హక్కు లేని వారు ఈనెల 15 వరకు నమోదు చేసుకోవచ్చని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 9 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చేవెళ్ల, ఏప్రిల్ 8 : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు చెప్పారు. సోమవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవచ్చన్నారు. గ్రేడ్ -1 ధాన్యానికి రూ. 2,203, సాధారణ గ్రేడ్ రకానికి రూ.2183 చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. వరి కోత అనంతరం రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ధాన్యం నాణ్యతను పరిశీలించిన అనంతరం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తమ వెంట తీసుకురావాలని చెప్పారు. ధాన్యం డబ్బులను బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఇన్‌చార్జి ప్రవీణ్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

▸ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్, ఏప్రిల్ 8: ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలన్నారు. ఈనెల 25 నుంచి మే2వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, అదేవిధంగా 2.30గంటల నుంచి 5.30గంటల వరకు రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్ టెన్త్‌కు సంబంధించి వికారాబాద్‌లో రెండు, తాండూరులో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వాటిలో 691 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓపెన్ ఇంటర్ పరీక్షలకు వికారాబాద్‌లో మూడు, తాండూరులో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 1095 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతిలేదన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమ కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష సమయాలను బట్టి విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను నడిపించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో రేణుకాదేవి, డీఎంహెచ్‌వో పల్వాన్‌కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ రాంరెడ్డి, విద్యుత్‌శాఖ డీఈ సత్యనారాయణ, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ రమేష్, పోలీస్, ఆర్టీసీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌కు ఫైర్ ఇంజన్ మంజూరు

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 8 : షాద్‌నగర్ ఫైర్ స్టేషన్‌కు మరో ఫైర్ ఇంజన్ మంజూరైంది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం విపత్తు నిర్వాహణ, ఫైర్ సర్వీసెస్ శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డితో సమావేశమయ్యారు. షాద్‌నగర్ పారిశ్రామిక ప్రాంతమని ఇక్కడ మొదటి నుంచి ఒకే ఫైర్ ఇంజన్ ఉందని నాగిరెడ్డి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు. అధనంగా మరో వాహనం కావాలని కోరగా వెంటనే ఆయన మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ అగ్ని మాపక శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేయాలని, సిబ్బంది కొరత లేకుండా చూడాలని కోరారు.



ఫైర్ ఇంజన్ మంజూరు పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే శంకర్



పంచాంగం కరపత్రాలను విడుదల చేస్తున్న సీఎం

అర్చకుల సమస్యలు పరిష్కరించాలి

కొడంగల్, ఏప్రిల్ 8: తమ సమస్యలను పరిష్కరించాలని దూపదీప నైవేద్య అర్చకులు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సమావేశానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా కొడంగల్‌లో తన స్వగృహంలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు సీఎంకు తమ సమస్యలను వివరించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు అర్చకులు తెలిపారు. అనంతరం దూపదీప నైవేద్య అర్చకుల సంఘం వారు రూపొందించిన ఉగాది పంచాంగ పోస్టర్‌ను సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, దూపదీప నైవేద్య అర్చకసంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్థ చారి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుడిని పార్టీలో ఎలా చేర్చుకుంటారు?

ఘట్‌కేసర్, ఏప్రిల్ 8: చౌదరిగూడ మాజీ సర్పంచులు భైరు రమాదేవి, రాములు గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చు కోవడంపై కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. చౌదరిగూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన మక్తలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కట్ట అంజనేయులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్, మాజీ పంచాయతీ సభ్యులు పసులాది నర్సింగ్ రావు, ఆర్ బోజిరెడ్డి, నాయకులు సిద్దగోని నర్సింహ గౌడ్, దామోదర్‌రెడ్డి, ముద్దమేశ్వర్, ధన్‌రాజ్, క్రాంతి. లక్ష్మణ్ తదితరులు మాట్లాడారు. భూకాబ్జాదారులను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి 10ఎళ్లుగా కాంగ్రెస్ కార్యక్తలను అనుక్షణం తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తిని పార్టీలో చేర్చుకోవడంపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన చౌదరిగూడ మాజీ సర్పంచులు భైరు రమాదేవి, భైరు రాములు గౌడ్‌లను పార్టీలో చేర్చుకోవద్దని కాంగ్రెస్ అధిష్టానంకు సూచించినట్లు తెలిపారు. అయిన సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేర్పించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భైరు రాములుగౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించి, పలుమార్లు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలతో శవయాత్రలు చేయించాడని గుర్తుచేశారు. స్థానిక నాయకులకు కాదని ఆయన అనేక మందితో రాయబారాలు నడిపి పార్టీలో చేరడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఉపాధి పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

▸ అడిషనల్ డీఆర్‌డీవో శైలజ



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శైలజ, సరిత

కందుకూరు, ఏప్రిల్ 8 : ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అడిషనల్ డీఆర్‌డీవో శైలజ సూచించారు. కొలతల ప్రకారం పూర్తిస్థాయిలో పనులను చేయాలని, తక్కువ పనిచేస్తే కూలీ డబ్బులు తగ్గుతాయని ఆమె తెలిపారు. సోమవారం మండలంలోని జైత్వారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించి, కూలీలతో పాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి ఉపాధి కూలీని రోజుకు రూ.300వందలకు పెంచడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు సూచించిన మేరకు పనులు చేయాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున ఉదయం 6గంటల నుంచి 10 వరకు పనులు చేపట్టాలని కొలతకన్నా పని తగ్గితే అదే రోజు సాయంత్రం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆ గ్రామంలో గల నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో సరిత, ఏపీవో రవీందర్‌రెడ్డి, టీఏలు రవికుమార్, తిరుపతిరావు, ఫీల్డ్‌అసిస్టెంట్, కూలీలు ఉన్నారు.



పాంబండలో తాగునీటి బాటిల్స్ పంపిణీ చేస్తున్న సభ్యులు

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి బాటిళ్ల పంపిణీ


కులకచర్ల, ఏప్రిల్ 8: చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం కులకచర్ల మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. జాతరకు వచ్చే భక్తులు నీటి ఎద్దడికి గురికాకుండా ఉచితంగా వాటల్ బాటిల్స్ పంపిణీ చేశారు. చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి నరేంద్రమోదీ మరోసారి ప్రధాని అయ్యేందుకు అవకాశం కల్పించాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మాజీ సర్పంచ్ జానకీరామ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు షైపాల్, పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, నాయకులు రామచంద్రయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న డీకే అరుణ

మోదీతోనే దేశ భద్రత సాధ్యం: డీకే అరుణ

కొత్తూర్, ఏప్రిల్ 8 : మోదీతోనే దేశ భద్రత సాధ్యమవుతుందని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. స్థానిక శ్రీలక్ష్మీ బంకెట్ హాల్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికల దృష్టిలో పెట్టుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే దేశం, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు నాగురావు నమోజి, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దేపల్లి అశోక్‌గౌడ్, చెంది మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



చేతి పంపునకు మరమ్మతు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

తాగునీటి ఎద్దడికి నివారణకు చర్యలు

కులకచర్ల, ఏప్రిల్ 8: కులకచర్ల గ్రామ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకుంటున్నట్లు కులకచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో సోమవారం పాడైన బోర్లకు మరమ్మతులు చేయించారు. గ్రామపరిధిలో ఐదు చేతిపంపులకు మరమ్మతులు చేయించి నీరు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని అన్నీ కాలనీలకు మిషన్ భగీరథ తాగునీటితో పాటు చేతిపంపుల ద్వారా నీరు అందిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

● వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి



వికారాబాద్, ఏప్రిల్ 8: జిల్లాలోని ప్రజలందరికీ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి శ్రీ క్రోధి నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. ఉగాది పండగను ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. ఈ నూతన సంవత్సరం అందరికీ కొత్త ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని ఉజ్వల భవిష్యత్తును అందించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు శాంతి శ్రేయస్సు సామరస్యం సంతోషాన్ని కలిగించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి



స్వామివారికి పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు

కొడంగల్, ఏప్రిల్ 8: కొడంగల్ లోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వేంకటేశ్వరస్వామి మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అవతార ఉత్సవంలో శ్రీవారి ఊరేగింపుతో ఆలయఅర్చకులు భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో సాంకేతిక తనిఖీ

పెద్దేముల్, ఏప్రిల్ 8: ఫర్టిలైజర్ షాపుల్లో ఎరువుల కొనుగోలు ఈ పాస్‌మెషిన్ ద్వారా జరిగే విధంగా చర్యలు చేపట్టి పారదర్శకంగా ఉండాలని జిల్లా వ్యవసాయధికారి గోపాల్ అన్నారు. మండలంలోని డీలర్ షాపులు, తట్టేపల్లి సొసైటీలో సాంకేతిక పరమైన ప్రక్రియను పరిశీలించారు. షాపుల్లో ఉన్న స్టాక్‌తో పాటు కొత్తగా వచ్చే ఎరువులను వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా తయారు చేసిన ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టమ్‌తో సర్వర్‌కు అనుసంధానమైన వివరాలతో ఎరువులను విక్రయించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నజీరుద్దీన్, సొసైటీ సీఈవో రాజమౌళి పాల్గొన్నారు.

చెరువు శిఖంను సర్వే చేయాలి

యాలాల, ఏప్రిల్ 8: అన్నాసాగర్ ఊర చెరువు శిఖం సర్వే చేసి వెంటనే హద్దులు పాతాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్‌లు రత్నమ్మ రవికుమార్, సాయిలు డిమాండ్ చేశారు. అన్నాసాగర్ గ్రామపరిధిలో గల ఊర చెరువు కబ్జాకు గురైందని పేర్కొంటూ సుమారు 60మంది రైతులు సోమవారం యాలాల తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. రైతులు తమ పిల్లలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే సర్వే చేసి హద్దు రాళ్ల ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రత్నమ్మ రవికుమార్, సాయిలు, గ్రామస్థులు

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

యాలాల, ఏప్రిల్ 8: మండలంలోని నాగసముందర్ మాజీ సర్పంచ్ కవిత భర్త భీమప్పపై చేసుకున్న యలాల ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎస్పీని బాధితులు భీమప్పతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు బుగ్గప్ప, శ్రీనివాస్, చంద్రయ్య, వెంకట్ రాములు మాట్లాడుతూ కొన్నిరోజుల కిందట గ్రామంలో జరిగిన ఒక కేసు విషయంలో మాజీ సర్పంచ్ భర్త భీమప్పను యాలాల ఎస్ఐ పిలిపించుకొని కొట్టాడని ఆరోపించారు. విచారణ చేపట్టి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పండుగలు సోదరభావంతో నిర్వహించాలి

● ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు



పరిగి: ఇఫ్తార్ విందులో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిలు



ఘట్‌కేసర్: ఇఫ్తార్ విందులో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి

పరిగి, ఏప్రిల్ 8: హిందూ, ముస్లింలు పండుగలను సోదరభావంతో నిర్వహించాలని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జి.రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగిలోని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నివాసంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలతో కలిసి ఉపవాస దీక్షలను అల్పాహారంతో విరమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్‌కృష్ణ, కె.హన్మంత్, కద్మూర్ ఆనందం, పరశురాంరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఇప్పటికే విసుగు చెందారని, మైనార్టీలందరు మాజీ సీఎం కేసీఆర్ వెంటే ఉంటున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడిన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పల్గుల మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు అంజనేయులు గౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింగరావు, నాయకులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలి



ఎంఈవో రాంరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

కొడంగల్, ఏప్రిల్ 8: ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కొడంగల్‌లో సోమవారం ఎంఈవో రాంరెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కొడంగల్‌లోని ప్రొవిడెన్స్ పాఠశాలలో అధికఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక



ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు

పూడూరు, ఏప్రిల్ 8: పాఠశాల పర్యవేక్షణలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఎన్నుకున్నట్లు మండలంలోని కడుమూరు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మధు అన్నారు. ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఎన్నిక నిర్వహించి అమ్మఆదర్శ కమిటీ చైర్‌పర్సన్‌గా గ్రామ మహిళా అధ్యక్షురాలు ఎం.లక్ష్మిని ఎన్నుకోగా, కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ సత్యనారాయణ, సురేష్, కమిటీ సభ్యులు సునిత, అమరేశ్వరి, సరిత, అంజలి, మల్లేష్, శంకర్, అనంతయ్య, కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాచవాని సింగారంలో నీటి సమస్య పరిష్కరించాలి



ఎంపీడీవో గీతకు వినతిత్రం అందజేస్తున్న జయచంద్ర, ఈశ్వర్ తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 8: కాచవానిసింగారం మహేశ్వరీ నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ నాయకులు సోమవారం ఎంపీడీవో గీతకు వినతి పత్రం అందజేశారు. మహేశ్వరీ నగర్‌లో నీటి సమస్య పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశాలు బుట్టదాఖలు చేశారని లేఖలో పేర్కొన్నారు. గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా అయ్యేందుకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు జయచంద్ర, మండల కార్యదర్శి ఈశ్వర్, సోమన్న, అబ్దుల్లా, ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మాసశివరాత్రి పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

శామీర్‌పేట, ఏప్రిల్ 8: శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం (శివాలయం)లో ఆదివారం రాత్రి మాసశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రధానార్చకులు గడియారం మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో వేదబ్రహ్మణుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, మంత్రపుష్పం, అర్చన, తీర్థప్రసాద వితరణ చేశారు. శామీర్‌పేట, తూంకుంటకు చెందిన భజన మండలి బృందం ఆధ్వర్యంలో భజనలు చేశారు. అనంతరం భక్తుల సహకారంతో అన్నదానం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం స్వీకరించారు.

వేసవి తాపంతో జనం బేజారు



మందిపాల్‌లో స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కొడుతున్న యువకులు

కులకచర్ల, ఏప్రిల్ 8: వేసవి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. వారం రోజుల నుంచి పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం బేజారవుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు వివిధ మార్గాలను ఎంచుకుంటున్నారు. చల్లని పానియాలు తాగడంతో పాటు స్విమ్మింగ్ చేసేందుకు ఆసక్తిచూపుతున్నారు. పది, ఇంటర్, డిగ్రీ పరీక్షలు పూర్తి కావడం, పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు కొనసాగుతుండటంతో చిన్నాపెద్దా తేడా లేకుండా స్విమ్మింగ్ పూల్ బాట పడుతున్నారు. వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటిపోవడంతో స్విమ్మింగ్ పూల్‌లను ఆశ్రయిస్తున్నారు. చౌడాపూర్ మండలం మందిపాల్ గ్రామ శివారులో గల స్విమ్మింగ్ పూల్ కళకళలాడుతోంది. మందిపాల్ గ్రామంతో పాటు చౌడాపూర్, వీరాపూర్, మక్త వెంకటాపూర్ పరిసర గ్రామాల, గిరిజన తండాల ప్రజలు స్విమ్మింగ్ పూల్‌కు చేరుకొని ఈత కొడుతూ సేదతీరుతున్నారు. స్విమ్మింగ్ పూల్ యజమానులు ఫీజువసూలు చేస్తున్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఈత నేర్పిస్తున్నారు.

ప్రజల ఆశీర్వాదంతో ఎంపీగా ఈటల గెలుపు ఖాయం



తూంకుంటలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఈటల రాజేందర్ కోడలు శంబితారెడ్డి

శామీర్‌పేట, ఏప్రిల్ 8: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం బీజేపీ ఎంపీగా పోటీ చేస్తున్న ఈటల రాజేందర్‌ను ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని ఈటల రాజేందర్ కోడలు శంబితారెడ్డి ధీమావ్యక్తం చేశారు. తూంకుంటలో సోమవారం సాయంత్రం ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆమె బీజేపీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శి హైమారెడ్డి, తూంకుంట మున్సిపల్ బీజేపీ ఉపాధ్యక్షురాలు నాగరాణి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పట్నం నరిసింహారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పుస్తకాలు చదవడంతో పఠన అభివృద్ధి

కొడంగల్ రూరల్, ఏప్రిల్ 8: విద్యార్థులు పుస్తకాలు చదవుతుండటంతో పఠన అభివృద్ధి జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు. సోమవారం కొడంగల్ మండలంలోని పాత కొడంగల్ ప్రాథమిక పాఠశాల గ్రంథాలయానికి 241 కథల పుస్తకాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రూ.150 కోసం యువకుడి ఆత్మహత్య



దింటు సాహు(ఫైల్)

మూడుచింతలపల్లి, ఏప్రిల్ 8: రూ.150 కోసం ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఒడిశాకు చెందిన దింటుసాహు(26) కుటుంబంతో కలిసి కొన్ని నెలల కిందట బతుకుదెరువు కోసం శామీర్‌పేట్ మండలం మజీద్‌పూర్‌కు వచ్చారు. గ్రామంలో నివాసముంటూ కూలీపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా దింటుసాహు మద్యానికిబానిసై తరచూ భార్య బిష్ణుసాహుతో గొడవ పడేవాడు. ఈక్రమంలో ఆదివారం ఉదయం దింటుసాహు మద్యం తాగి ఇంటికి వచ్చాడు. తనకు రూ.150ఇవ్వాలని భార్యతో గొడవ పడ్డాడు. ఆమె డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో మనస్తాపానికి గురయ్యాడు. మద్యం మత్తులో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



శద్దుల్లా అనిరుథ్ (ఫైల్)

కీసర రూరల్, ఏప్రిల్ 8: ట్రాలీ ఆటోను బైక్ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన సోమవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య కథనం ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన శద్దుల్లా అనిరుద్ తన మిత్రులతో కలిసి హాస్టల్‌లో ఉంటూ సీఎంఆర్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. సోమవారం క్రికెట్ ఆడేందుకు తన బైక్‌పై కుందన్‌పల్లి చౌరస్తా నుంచి కీసర మండలంలోని గోధుమకుంటలో స్టేడియానికి వస్తున్నాడు. ఈక్రమంలో ఎదురుగా వస్తున్న ఆటో ట్రాలీని బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన అనిరుథ్ అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 8: బండరాళ్లతో తలపై బాది ఓవ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఈ దారుణ ఘటన సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మురాహరిపల్లి శివార్లలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన మనీష్ వాస్మాన్(35) అనే వ్యక్తిని మురహరిపల్లి గ్రామా సమీపంలోని హనీబర్గ్ రీసార్ట్ సమీపంలో గుర్తుతెలియని దుండగులు ఆదివారం రాత్రి రాళ్లతో తలపై బాది హత్య చేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. సోమవారం ఉదయం ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

మహిళ బ్యాంకు ఖాతా నుంచి రూ.1.73లక్షలు డ్రా చేసిన యువకుడు

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 8: ఏటీఎం నుంచి డబ్బులు తీయడం తెలియక ఓవ్యక్తి సాయం కోరగా సదరు వ్యక్తి ఆ మహిళకు కుచ్చుటోపీ పెట్టాడు. ఏటీఎం కార్డు నుంచి దర్జాగా రూ.173లక్షలు కాజేశాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పూడూరు గ్రామానికి చెందిన పుణ్యవతి(40) గత జనవరి 27న డబ్బులు విత్‌డ్రా చేయడానికి తన బ్యాంకు ఏటీఎం కార్డుతో మేడ్చల్ పట్టణంలోని యాక్సిస్ బ్యాంకు ఏటీఎం వద్దకు వచ్చింది. డబ్బులు విత్‌డ్రా చేసే విధానం తెలియక పుణ్యవతి అక్కడే ఉన్న ఓగుర్తుతెలియని యువకుడికి తన వద్ద ఉన్న ఏటీఎం కార్డు ఇచ్చి పిన్ నెంబరు తెలిపింది. దీంతో ఆ యువకుడు పుణ్యవతి చెప్పినట్లు రూ.4వేలు విత్‌డ్రా చేసి ఇచ్చాడు. అనంతరం పుణ్యవతికి ఆమె ఏటీఎం కార్డుకు బదులుగా అతడి వద్ద ఉన్న మరో ఎస్‌బీఐ కార్డును ఇచ్చాడు. దీంతో కార్డు మార్చి ఇచ్చిన విషయం గమనించని పుణ్యవతి యువకుడు ఇచ్చిన కార్డును తనవద్ద భద్రపరుచుకుంది. కాగా నాలుగు రోజుల కిందట డబ్బులు డ్రాచేయడానికి ఏటీఎం వద్దకు వెళ్లగా బ్యాంకు కార్డు పని చేయలేదు. దీంతో కార్డును పరిశీలించగా ఆకార్డు తనది కాదని గుర్తించి వెంటనే బ్యాంకు అధికారులను సంప్రదించి ఖాతాలోని వివరాలు తెలుసుకుంది. ఖాతా నుంచి రూ.1.73లక్షలు విత్‌డ్రా చేసినట్లు రికార్డులో ఉంది. దీంతో బాధితురాలు సోమవారం మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టారు.

బైక్‌పై నుంచి పడి మహిళ మృతి

బషీరాబాద్, ఏప్రిల్ 8: ప్రమాదవశత్తూ బైక్‌పై నుంచి కిందపడి ఓ గిరిజన మహిళ మృతి చెందింది. ఈ ఘటన బషీరాబాద్ మండలం నవాల్గ-పర్వత్‌పల్లి మధ్యలో గట్టువద్ద అంజనేయస్వామి దేవాలయం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తౌర్యానాయక్ తండాకు చెందిన తారిబాయి(36) కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని బొందెంపల్లి తండాలోని తల్లిగారి ఇంటికి రెండు బైక్‌లపై బయల్దేరారు. మార్గమధ్యలోని ఆంజనేయస్వామి ఆలయం వద్దకు రాగానే బైక్‌పై వెనుక కూర్చున్న తారిబాయి వాహనంపై నుంచి రెండుచేతులతో దేవుడిని మొక్కుతుండగా కిందపడింది. ఈప్రమాదంతో తలకు బలమైన గాయమై ఆమె అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోయింది. కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు కుటుంబీకులు వాపోయారు. మృతురాలి భర్త జాదవ్‌సంజీవ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


పేదలకు వైద్య సేవలందించడమే ధ్యేయం



బాబాగూడలో రోగులకు మందులను అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు

శామీర్‌పేట, ఏప్రిల్ 8: మారుమూల గ్రామాల్లోని అనారోగ్యంతో బాధపడుతున్న పేద, నిరుపేదలను చేరదీసి అందుబాటులో వైద్యసేవలను అందించడమే మెడిసిటీ ఆస్పత్రి వారి ధ్యేయమని ఆ ఆస్పత్రి డాక్టర్ రత్నదీప్ అన్నారు. బాబాగూడ గ్రామంలో సోమవారం మెడిసిటి ఆస్పత్రి వారు పెద్ద ఎత్తున ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మెడిసిటి డాక్టర్లు రత్నదీప్, జీవన్, బబిత, మేఘన, వైద్య సిబ్బంది, రోగులను పరిక్షించి వివిధ రకాల మందులను అందజేశారు. అలాగే రోగులకు బీపీ, షుగర్, థైరాయిడ్, చెవి, ముక్కు, గొంతు, గడ్డలు, కుటుంబ నియంత్రణ, తదితర పరిక్షలను చేశారు. ఈ శిబిరంలో 118 మంది రోగులకు వైద్యులు షుగర్, బీపీ టెస్టులను చేశారు. దాదాపు 150 మంది రోగులను వైద్యులు పరిక్షించి మందులను అందచేశారు. అదేవిధంగా 38 మంది రోగులను గుర్తించి ఆస్పత్రిలో చేర్చుకొని వైద్య సేవలందించేంచడానికి మెడిసిటీ ఆస్పత్రికి డాక్టర్లు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు, కారోబార్ రోజారెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రంను ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 8: అంకుషాపూర్‌లో జర్నలిస్టు నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ముచుకుంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. రు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ధర్మారెడ్డి, శ్రీశైలం, జీవన్‌రెడ్డి, వెంకటేష్, గణేష్, గోపాల్‌రెడ్డి, ముచుకుంద ఫౌండేషన్ ప్రతినిధులు ప్రియాంక, శివ, రమేశ్ ముదిరాజ్, నరసింహచారి, శంకర్ స్థానికులు పాల్గొన్నారు.

భూతగాదాలో వ్యక్తి దారుణ హత్య

యాలాల, ఏప్రిల్ 8: భూ తగాదాలో దాయాదుల మధ్య జరిగిన ఘర్షణ ఓ వ్యక్తి హత్యకు దారితీసింది. ఈ ఘటన మండలంలోని పగిడిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్ర హన్మప్ప(45) దాయదులైన సమప్ప మధ్య కొన్ని రోజుల నుంచి భూమి విషయంలో తరచూ గొడవలు పడుతున్నారు. రెండు మూడు రోజుల కిందట ఇదే విషయమై హన్మప్ప, సమప్ప ఆయన కుమారుడు రాకేష్‌ల మధ్య గొడవ జరిగింది. తాజాగా సోమవారం గ్రామంలో గల ఇంటి వద్ద మేకల విషయమై గొడవ చోటుచేసుకుంది. అనంతరం హన్మప్ప తన పొలం దగ్గర సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. హన్మప్ప శరరీంపై తీవ్రగాయాలు అయినట్లు గ్రామస్థులు తెలిపారు. కాగా తమ తండ్రిని సమప్ప కుమారుడు రమేష్ ఆయన స్నేహితులు కలిసి పొలం దగ్గర హత్య చేసి ఉంటారని మృతుడి కుమారుడు మోహన్ అనుమానం వ్యక్తం చేశారు. ఘటనాస్థలాన్ని తాండూరు రూరల్ సీఐ అశోక్ కుమార్, యాలాల పోలీసులు సందర్శించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కత్తితో దాడి చేసి పుస్తెలతాడు అపహరణ

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 8: ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓమహిళపై దాడి చేసి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు, గుండ్లను ఎత్తుకెళ్లిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అత్వెల్లి సమీపంలోని ఎస్ఎల్ఆర్ నగర్ నివాసి మహామాయ(40) ఇంట్లో ఒంటరిగా ఉన్న విషయం గమనించిన ఓ వ్యక్తి మంకీ క్యాప్ ధరించి ఇంట్లో ప్రవేశించి మహామాయను కత్తితో బెదిరించాడు. ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడు, గుండ్లను అపహరించి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ క్రమంలో ఆమె చేతివేళ్లకు గాయాలయ్యాయి. బాధజత/ఆశ/ మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం డాగ్ స్క్వాడ్‌ను రప్పించి పరిసరాలను పరిశీలించారు.

రూ.15వేల జరిమానా

బషీరాబాద్, ఏప్రిల్ 8: ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మొరంతవ్వి తరలించిన ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్‌కు రెవెన్యూ అధికారులు రూ.15వేల జరిమానా విధించినట్లు బషీరాబాద్ ఎస్ఐ రమేష్ సోమవారం తెలిపారు. ఈనెల 1వ తేదీన మండలంలోని మైల్వార్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్లతో మొరంను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు వాహనాలను సీజ్‌చేసిన సంగతి తెలిసిందే. తహసీల్దార్ వై.వెంకటేష్‌కు వాహనాలను పోలీసులు అప్పగించగా రెండింటికీ జరిమానా విధించారు.